నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
7 ఫిబ్రవరి 2024
పేజీలు 8


**హైదరాబాద్ టాప్-5**

మహిళల సంరక్షణ, ఉపాధి, వసతి, పని ప్రదేశాల్లో భద్రత వంటి 17 అంశాల్లో అవతార్ సంస్థ నిర్వహించిన సర్వే వివరాలను జనవరి 4న విడుదల చేసింది. దీనిలో చెన్నై మొదటి స్థానంలో నిలువగా, బెంగళూరు 2, పుణె 3, ముంబై 4, హైదరాబాద్ 5వ స్థానాల్లో నిలిచాయి. తర్వాతి 6, 7, 8, 9, 10వ స్థానాల్లో కోల్‌కతా, అహ్మదాబాద్, ఢిల్లీ, కోయంబత్తూర్, జైపూర్ ఉన్నాయి.

# యథాతథంగా పన్నుల విధానం - పర్యాటకానికి ప్రోత్సాహం

## మధ్యంతర బడ్జెట్ 2024-25

- కొత్త పథకాల ప్రస్తావన లేకుండా, పాత స్కీమ్‌ల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారు.
- 2024–25 ఆర్థిక సంవత్సర మధ్యంతర బడ్జెట్‌ను రూ.47,65,768 కోట్లతో ప్రవేశ పెట్టారు.
- ఆహారం, ఎరువులపై రాయితీల్లో తగ్గుదల: ఆహారం, ఎరువులపై ఇస్తున్న రాయితీల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది కోత విధిస్తూ వస్తుంది. 2024–25 కి ఆహారం, ఎరువుల రాయితీలను రూ.3.69 లక్షల కోట్లుగా నిర్ణయించారు.
- **గ్రామీణాభివృద్ధికి కేటాయింపులు:** 2024–25 మధ్యంతర బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు రూ.1.77 లక్షల కోట్లు కేటాయించారు. 2023–24లో రూ.1.57 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 12 శాతం అధికం.
- 2024–25 మధ్యంతర బడ్జెట్‌లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కోసం రూ.86,000 కోట్లు కేటాయించగా, గత బడ్జెట్‌లో దీనికి రూ.60,000 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే 43 శాతం ఎక్కువ కేటాయించడం విశేషం.
- ఈ బడ్జెట్‌లో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనకు రూ.12,000 కోట్లు ప్రకటించారు. గత బడ్జెట్‌లో రూ.19,000 కోట్లు కేటాయించారు.



**2024-25 ఆర్థిక సంవత్సర మధ్యంతర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు. వరుసగా ఆరోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ ఈసారి కేవలం 58 నిమిషాల్లోనే తన ప్రసంగాన్ని ముగించారు. ఈ మధ్యంతర బడ్జెట్‌లో సమ్మిళిత అభివృద్ధి, సామాజిక న్యాయం, పేదలు/ రైతుల సంక్షేమం, యువత సాధికారత, నారీశక్తి, సుపరిపాలన, స్థూల జాతీయోత్పత్తి వృద్ధి, ఆర్థిక నిర్వహణ, ప్రపంచంలో పోటీ వంటి అంశాల గురించి ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు.**

**ముఖ్యాంశాలు**

- మొత్తం బడ్జెట్– రూ.47,65,768 కోట్లు
- మూలధన వసూళ్లు– రూ.17,64,494 కోట్లు
- మూలధన వ్యయం– రూ.11,11,111 కోట్లు
- రెవెన్యూ వసూళ్లు– రూ.30,01,274 కోట్లు
- రెవెన్యూ వ్యయం– రూ.36,54,657 కోట్లు

**స్వరూపం (రూ.కోట్లలో)**

| | 2023-24 బడ్జెట్ అంచనాలు | సవరించిన అంచనాలు | 2024-25 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|
| 1) రెవెన్యూ వసూళ్లు | 26,32,281 | 26,99,712 | 30,01,274 |
| 2) పన్ను ఆదాయం | 23,30,631 | 23,23,918 | 26,01,574 |
| 3) పన్నేతర ఆదాయం | 3,01,650 | 3,75,795 | 3,99,701 |
| 4) మూలధన వసూళ్లు | 18,70,816 | 17,90,773 | 17,64,494 |
| 5) రుణాల తిరిగి వసూళ్లు | 23,000 | 26,000 | 29,000 |
| 6) ఇతర మూలధన వసూళ్లు | 61,000 | 30,000 | 50,000 |
| 7) అప్పులు, ఇతర వసూళ్లు | 17,86,816 | 17,34,773 | 16,85,494 |
| 8) మొత్తం వసూళ్లు | 45,03,097 | 44,90,486 | 47,65,768 |
| 9) మొత్తం వ్యయం | 45,03,097 | 44,90,486 | 47,65,768 |
| 10) రెవెన్యూ ఖాతా | 35,02,136 | 35,40,239 | 36,54,657 |
| 11) వడ్డీ చెల్లింపులు | 10,79,971 | 10,55,427 | 11,90,440 |
| 12) మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 3,69,988 | 3,21,190 | 3,85,582 |
| 13) మూలధన ఖాతా | 10,00,961 | 9,50,246 | 1,11,111 |
| 14) రెవెన్యూ లోటు | (10–1) 8,69,855 (2.9%) | 8,40,527 (2.8%) | 6,53,383 (2%) |
| 15) ప్రభావిత రెవెన్యూ లోటు | (14–12) 4,99,867 (1.7%) | 5,19,337 (1.8%) | 2,67,801 (0.8%) |
| 16) ద్రవ్య లోటు | (1+5+6) 17,86,816 (5.9%) | 17,34,773 (5.8%) | 16,85,494 (5.1%) |
| 17) ప్రాథమిక లోటు | (16–11) 7,06,845 (2.3%) | 6,79,346 (2.3%) | 4,95,054 (1.5%) |



**వ్యవసాయ రంగ కేటాయింపులు**

- వ్యవసాయం, అనుబంధ రంగాలకు గతేడాదిలో పోలిస్తే నిధుల కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. 2023–24లో రూ.1.25 లక్షల కోట్లు ఇవ్వగా ఈసారి రూ.1.27 లక్షల కోట్ల కేటాయించారు.

**వ్యవసాయ కేటాయింపుల్లో కొన్ని (రూ.కోట్లలో)**

| | 2023-24 | 2024-25 |
|---|---|---|
| వ్యవసాయ పరిశోధన, విద్యావిభాగం | 9,876 | 9,941 |
| పీఎం కిసాన్ | 60,000 | 60,000 |
| మత్స్యశాఖ | 1,701 | 2,584 |
| పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు | 3,913 | 4,521 |
| ఆహార శుద్ధి పరిశ్రమలు | 2,911 | 3,290 |

**కీలక పథకాలకు కేటాయింపులు**



- కల్యాణ్ అన్న యోజన– రూ.2,05,250 కోట్లు
- సమగ్ర శిక్ష– రూ.37,500 కోట్లు
- స్వచ్ఛ భారత్– రూ.12,192 కోట్లు
- అంగన్‌వాడీ కేంద్రాలకు–రూ.21,200 కోట్లు
- జాతీయ ఆరోగ్య మిషన్–రూ.38,187 కోట్లు
- అమృత్, స్మార్ట్ సిటీస్– రూ.10,400 కోట్లు
- ఆయుష్మాన్ భారత్– రూ.7,500 కోట్లు
- జీవనోపాధి మిషన్– రూ.15,047 కోట్లు
- కిసాన్ సమ్మాన్ నిధి– రూ.60,000 కోట్లు
- పీఎం శ్రీ– రూ.6,050 కోట్లు
- జల్ జీవన్ మిషన్– రూ.70,163 కోట్లు
- నదుల అనుసంధానం– రూ.3,500 కోట్లు
- పంటల బీమా– రూ.14,600 కోట్లు

**రూపాయి రాక (పైసలు)**

కార్పొరేట్ పన్ను– 17
ఆదాయ పన్ను– 19
కస్టమ్స్ సుంకం– 4
కేంద్ర ఎక్సైజ్ సుంకం– 5
జీఎస్టీ– 18
పన్నేతర ఆదాయం– 7
రుణేతర మూలధన వసూళ్లు– 1
రుణాల ద్వారా– 28

**రూపాయి పోక (పైసలు)**

కేంద్ర పథకాలకు– 16
వడ్డీ చెల్లింపులకు– 20
రక్షణకు– 8
సబ్సిడీలకు– 6
ఆర్థిక సంఘం,
ఇతర బదిలీలకు– 8
కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా– 20
కేంద్ర ప్రాయోజిత పథకాలకు– 8
పింఛన్లు– 4
ఇతర వ్యయం– 10

**కీలక రంగాల కేటాయింపులు (రూ.కోట్లలో)**

- విద్య– 1,20,628
- రోడ్డు రవాణా– 2,78,000
- ఆరోగ్యం– 90,659
- జల్ శక్తి– 98,419
- రైల్వే శాఖ– 2,55,393
- హోం శాఖ– 2,02,869
- ప్రజా పంపిణీ– 2,13,323
- పట్టణ వ్యవహారాలు– 77,523
- పంచాయతీ రాజ్– 1,184
- మహిళ, శిశు అభివృద్ధి– 26,902

**ఆదాయ పన్ను శ్లాబులు యథాతథం:** ఈ మధ్యంతర బడ్జెట్‌లో ప్రత్యక్ష, పరోక్ష పన్ను రేట్లల్లో ఎటువంటి మార్పులు చేయడం లేదు. వ్యక్తిగత ఆదాయ పన్ను శ్లాబుల్లో ఎటువంటి మార్పులు లేవు.

**పన్ను శ్లాబులు (కొత్త పన్ను విధానం)**

| ఆదాయ పరిమితి | పన్ను రేటు |
|---|---|
| రూ.0–3 లక్షలు | 0 శాతం |
| రూ.3–6 లక్షలు | 5 శాతం |
| రూ.6–9 లక్షలు | 10 శాతం |
| రూ.9–12 లక్షలు | 15 శాతం |
| రూ.12–15 లక్షలు | 20 శాతం |
| రూ.15 లక్షల కంటే ఎక్కువ | 30 శాతం |

పన్ను శ్లాబులు (పాత విధానం)

| | | ఆదాయ పరిమతి | పన్ను రేటు |
|---|---|---|---|
| ఎ) | 60 ఏండ్లలోపు | రూ.2,50,000 | 0 శాతం |
| | | రూ.2,50,001–5,00,000 | 5 శాతం |
| | | రూ.5,00,001–10 లక్షలు | 20 శాతం |
| | | రూ. 10,00,001 ఆపైన | 30 శాతం |
| బి) | 60–80 ఏండ్ల లోపు | రూ.3,00,000 | 0 శాతం |
| | | రూ.3,00,001–5 లక్షలు | 5 శాతం |
| | | రూ.5,00,001–10 లక్షలు | 20 శాతం |
| | | రూ.10,00,001 ఆపైన | 30 శాతం |
| సి) | 80 ఏండ్ల పైబడినవారికి | రూ.5,00,000 | 0 శాతం |
| | | రూ.5,00,001– 10 లక్షలు | 20 శాతం |
| | | రూ.10,00,001 ఆపైన | 30 శాతం |

- జీ వై ఏ ఎన్ (గరీబ్, యువ, అన్నదాత, నారీ) ఈ నాలుగు వర్గాలే ప్రాధాన్యంగా బడ్జెట్ ప్రసంగం.

**రక్షణ రంగ కేటాయింపులు:** రూ.6.21 లక్షల కోట్లు ప్రతిపాదించారు. గతేడాది రూ.5.94 లక్షల కోట్లు కేటాయించారు.

**పర్యాటకానికి ప్రోత్సాహం:** దేశీయ పర్యాటక అభివృద్ధికి లక్షద్వీప్, ఇతర దీవులను సిద్ధం చేయనున్నారు. మౌలిక వసతులు, పోర్టుల అనుసంధానం, సౌకర్యాల కల్పనకు ఊతం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

**పేదల సంక్షేమం:** పేదరిక సాధికారత కోసం ప్రభుత్వం వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేసింది. ఫలితంగా గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు.

- వివిధ పథకాల రూపంలో రూ.34 లక్షల కోట్లు నేరుగా జన్‌ధన్ ఖాతాలో జమ అయ్యాయి.
- పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతి వృత్తుల వారు ప్రయోజనం పొందారు.

**యువత:** యువతకు తగిన ప్రోత్సాహాన్ని, సాధికారతను అందించడంపై దేశ శ్రేయస్సు ఆధార పడింది. ప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యావిధానం–2020 దేశంలో గుణాత్మక సంస్కరణలకు మార్గం వేసింది.

- పీఎం శ్రీ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుంది. స్కిల్ ఇండియా మిషన్ ద్వారా 1.4 కోట్ల మంది యువత శిక్షణ పొందారు.
- ప్రభుత్వం 7 ఐఐటీలు, 16 ట్రిపుల్ ఐటీలు, 7 ఎయిమ్స్, 390 యూనివర్సిటీలతో పాటు 3 వేల కొత్త ఐటీలను నెలకొల్పింది.

మిగతా 6వ పేజీలో...

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

